# గోధుమల 6వ ఇ-వేలం నిర్వహించిన భారత ఆహార సంస్థ

న్యూఢిల్లీ, మార్చి 17: గోధుమలు, గోధుమ పిండి ధరల నియంత్రణలో భాగంగా మార్కెట్ జోక్యంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) 15.03.2023న వారంవారీ గోధుమల 6వ ఇ-వేలం నిర్వహించింది. ఈ మేరకు 23 ప్రాంతాల్లోని 611 డిపోల నుంచి 10.69 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) గోధుమలను విక్రయానికి పెట్టింది. తదనుగుణంగా ఇ-వేలంలో పాల్గొన్న 970 మంది పాటదారులకు 4.91 'ఎల్ఎంటి' గోధుమలను విక్రయించింది.

ప్రస్తుత 6వ ఇ-వేలంలో అఖిలభారత ప్రాతిపదికన క్వింటాలుకు సగటు నిర్దిష్ట ధర రూ.2140.46 కాగా, సగటు అమ్మకపు ధర రూ.2214.32/క్వింటా వంతున పలికింది. ప్రస్తుత 6వ వేలంలో 100 నుంచి 499 మెట్రిక్ టన్నుల మధ్య పరిమాణానికి గరిష్ఠ డిమాండ్ ఉండగా, తర్వాతి స్థానాల్లో 500-999 మెట్రిక్ టన్నులు, 50-100 మెట్రిక్ టన్నుల మధ్య గరిష్ఠ డిమాండ్ ఉంది.

గోధుమల తొలి వేలం 2023 ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించగా, 9.13 లక్షల మెట్రిక్ టన్నులను 1016 మంది పాటదారులకు వెయిటెడ్ సగటు ధర రూ.2474/క్వింటా వంతున విక్రయించారు. ఆ తర్వాత 2023 ఫిబ్రవరి 15 రెండో వేలంలో 3.85 'ఎల్ఎంటి' పరిమాణాన్ని 1060 మంది పాటదారులకు సగటు ధర రూ. 2338/క్వింటా వంతున అమ్మారు. ఇక 3వ ఇ-వేలంలో 5.07 'ఎల్ఎంటి' గోధుమలను 875 పాటదారులకు రూ.2173/క్వింటా వంతున, 4వ ఇ-వేలంలో 5.40 'ఎల్ఎంటి'లను 1049 మంది పాటదారులకు సగటు ధర రూ.2193.82/క్వింటా వంతున, 5వ ఇ-వేలంలో 5.39 'ఎల్ఎంటి'లను 1248 మంది పాటదారులకు సగటు ధర రూ.2197.91/క్వింటా వంతున విక్రయించారు. కాగా, 5వ ఇ-వేలం సమయానికి 28.86 'ఎల్ఎంటి' గోధుమలను విక్రయించగా, 14.03.2023నాటికి కొనుగోలుదారులు 23.30 'ఎల్ఎంటి'లను తరలించుకు వెళ్లారు.

ప్రస్తుత 6వ ఇ-వేలం తర్వాత 45 'ఎల్ఎంటి' గోధుమల మొత్తం కేటాయింపులో దేశీయ బహిరంగ మార్కెట్ విక్రయ పథకం (ఒఎంఎస్ఎస్-డి) కింద సంచిత విక్రయం 33.77 'ఎల్ఎంటి'కి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా గోధుమలు, పిండి ధరలు అదుపులోకి వచ్చినట్లయింది. ఈ విక్రయం ప్రభావంతో భవిష్యత్తులో ఈ పథకం కింద గోధుమల బహిరంగ అమ్మకాలకు నిర్వహించే టెండర్లలో ధరలు స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది.

# కోర్టులలో వర్చువల్ విచారణలు

న్యూఢిల్లీ, మార్చి 17:కోర్టు కార్యకలాపాలను నిర్వహించడం అనేది పరిపాలనా పరమైన అంశం మరియు ఇది ఖచ్చితంగా న్యాయవ్యవస్థ పరిధిలోకి వస్తుంది. కోర్టు కార్యకలాపాలు భౌతికంగా నిర్వహించాలా లేక ఆన్‌లైన్‌లో నిర్వహించాలా అనేది కోర్టులు నిర్ణయించాలి. ప్రస్తుతం సిజెఐ నేతృత్వంలోని సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ఇ-కమిటీ, న్యాయ శాఖతో సన్నిహిత సమన్వయంతో ఇ-కోర్టుల ప్రాజెక్టు మొత్తం ప్రణాళిక, విధానం మరియు అమలుకు బాధ్యత వహిస్తుంది. వీడియో కాన్ఫరెన్సింగ్ నిర్వహణలో ఏకరూపత మరియు ప్రామాణీకరణను తీసుకురావడానికి చట్టపరమైన పవిత్రతను మరియు చెల్లుబాటును అందించిన గౌరవనీయమైన సుప్రీంకోర్టు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జరిగే కోర్టు విచారణలకు 6 ఏప్రిల్ 2020 న భారత సర్వోన్నత న్యాయస్థానం (సుమోటు రిట్ (సివిల్) నం. 5/2020)ను ఆమోదించింది. ఇంకా, వీడియో కాన్ఫరెన్సింగ్ నియమాలను ఐదుగురు జడ్జిల కమిటీ రూపొందించింది. ఇది స్థానిక అవసరాలకు అనుగుణంగా అన్ని హైకోర్టులకు పంపిణీ చేయబడింది.

ఐఈసీ ప్రచారంలో భాగంగా ఇ-కోర్ట్స్ ప్రాజెక్ట్ కింద అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి న్యాయ అధికారులు, న్యాయవాదులు మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. రాష్ట్రాల న్యాయమూర్తులు, న్యాయస్థాన సిబ్బంది మరియు న్యాయవాదులతో సహా దాదాపు 5,13,080 మంది వాటాదారులను కవర్ చేస్తూ ఐసీటిపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలు ఇ-కమిటీ, ఎస్‌సిఐ ద్వారా నిర్వహించబడ్డాయి.

డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ యొక్క 103వ తాత్కాలిక నివేదిక యొక్క వివిధ పరిశీలనలు మరియు సిఫార్సులపై చర్య తీసుకున్న నివేదిక 16.12.2020న రాజ్యసభ సెక్రటేరియట్‌కు అందించబడింది. ఇదే అంశం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ముందు పరిశీలనలో ఉంది.

# మైనారిటీల సంక్షేమం మరియు అభ్యున్నతి కోసం వివిధ పథకాలను అమలు

న్యూఢిల్లీ, మార్చి 17:నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలకు చెందిన వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం మైనారిటీలు ప్రత్యేకించి సమాజంలోని ఆర్థికంగా బలహీనమైన మరియు తక్కువ ప్రాధాన్యత కలిగిన వర్గాలతో సహా ప్రతి వర్గాల సంక్షేమం మరియు అభ్యున్నతి కోసం వివిధ పథకాలను అమలు చేస్తుంది.

మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా నోటిఫై చేయబడిన ఆరు (6) మైనారిటీ కమ్యూనిటీల సామాజిక ఆర్థిక మరియు విద్యాపరమైన సాధికారత కోసం దేశవ్యాప్తంగా వివిధ పథకాలను అమలు చేస్తుంది. మైనారిటీ వర్గాలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయి.

మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పథకాల కింద రాష్ట్రాల వారీగా నిధుల కేటాయింపు జరగదు. అయితే గుర్తించబడిన ప్రాంతంలో కమ్యూనిటీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రాయోజిత పథకం అయిన ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమ్ (పీఎంజేవీకే) కింద పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు విడుదల చేయబడతాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ శాఖకు సంబంధించిన సవరించిన విధానం ప్రకారం రాష్ట్రాలు నిధులను ఉత్తమంగా ఉపయోగించుకునేలా చూసుకోవడానికి, ఇప్పుడు పీఎంజేవీకే కింద నిధుల విడుదల వ్యక్తిగత ప్రాజెక్టులతో ముడిపడి లేదు. పీఎంజేవీకే కింద విడుదల చేసిన నిధులను వినియోగించుకునేందుకు రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించారు. పీఎంజేవీకే స్టేట్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ) యొక్క బ్యాంక్ ఖాతాలో అందుబాటులో ఉన్న మొత్తం ఒక ఉమ్మడి సమూహాన్ని ఏర్పరుస్తుంది. ఇది కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రాష్ట్రాలు ఉపయోగించుకోవచ్చు. అలాగే ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం (పీఎంజేవీకే) దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయడానికి 2022-23 ఆర్థిక సంవత్సరం నుండి సవరించబడింది. పీఎంజేవీకే కింద సృష్టించబడిన అన్ని ఆస్తులను జియో-ట్యాగింగ్చేయడానికి మరియు పీఎంజేవీకే కింద ప్రాజెక్ట్‌ల మెరుగైన అమలు/ పర్యవేక్షణ కోసం వివిధ దశల నిర్మాణం/ప్రాజెక్ట్‌ల పూర్తి ఫోటోగ్రాఫ్‌ల తో సహా ప్రాజెక్ట్ నిర్దిష్ట లక్షణాలను సంగ్రహించడానికి పీఎంజేవీకే భువన్ మొబైల్ యాప్ అభివృద్ధి చేయబడింది.

మైనారిటీల కోసం అమలు చేయబడిన పథకాల ప్రయోజనాలు వాస్తవానికి ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూసుకోవడానికి నైపుణ్యంతో సహా ఈ మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ పథకాల క్రింద స్కాలర్‌షిప్ మొత్తం/స్టైపెండ్/ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) విధానం ద్వారా విడుదల చేయబడుతుంది. ఇంకా, స్కాలర్‌షిప్ పథకాలు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్‌పి) ద్వారా అమలు చేయబడుతున్నాయి. ఇందులో తనిఖీ, డి-డూప్లికేషన్‌ను నివారించడం, మధ్యవర్తులు, తప్పుడు లబ్ధిదారులు మొదలైన వారిని తొలగించడం జరుగుతుంది. ఈ సమాచారాన్ని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానంలో అందించారు.

# ఎక్సర్‌సైజ్ సీ డ్రాగన్ 23



న్యూఢిల్లీ, మార్చి 17:"ఎక్సర్‌సైజ్ సీ డ్రాగన్ 23"లో పాల్గొనేందుకు భారత నౌకాదళానికి చెందిన పీ8ఐ విమానం 14 మార్చి 23న అమెరికాలోని గ్వామ్‌కు చేరుకుంది. దీర్ఘ పరిధి ఎంఆర్ ఏఎస్‌డబ్ల్యూ ఎయిర్‌క్రాఫ్ట్ కోసం అమెరికా నౌకాదళం నిర్వహించే ఉమ్మడి, బహుళాంశిక విన్యాసాల మూడో ఎడిషన్ ఇది.

మార్చి 15-30 తేదీల్లో విన్యాసాలు సాగుతాయి. సమన్వయంతో కూడిన, జలాంతర్గామి విధ్వంసక యుద్ధ విన్యాసాలను పాల్గొనే దేశాలు ప్రదర్శిస్తాయి. అధునాతన ఏఎస్‌డబ్ల్యూ డ్రిల్‌ను చేర్చడం వల్ల ఈ విన్యాసాల సంక్లిష్టత, పరిధిని గత కొన్ని సంవత్సరాలుగా క్రమంగా పెరిగింది.

నీటి అడుగున ఉన్న లక్ష్యాలను గుర్తించడంలో యుద్ధ విమాన సామర్థ్యాలను ఈ విన్యాసాలు పరీక్షిస్తాయి, అదే సమయంలో నైపుణ్యాన్ని కూడా పరస్పరం పంచుకుంటాయి. అమెరికా నౌకాదళానికి చెందిన పీ8ఏ, జపాన్ మారిటైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ నుంచి పీ1, రాయల్ కెనడియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి సీపీ 140, ఆర్‌వోకేఎన్ నుంచి పీ3సీతో పాటు భారతీయ నౌకాదళం నుంచి పీ8ఐ ఈ విన్యాసాల్లో పాల్గొంటాయి.

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో నిబద్ధతపై ఆధారపడి, మిత్రదేశాల నౌకాదళాల మధ్య ఉన్నత స్థాయి సమన్వయాన్ని సాధించడం ఈ విన్యాసాల లక్ష్యం.

# భూకంప ప్రమాద తీవ్రత ప్రమాణాలు రూపొందించడానికి భూకంప ప్రభావిత ప్రాంతాల్లో అధ్యయనం

న్యూఢిల్లీ, మార్చి 17:సహజ సిద్ధ కారణాల వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయి. దీనిలో మానవ తప్పిదాల వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయని భావించడం ఎల్లప్పుడూ సమంజసం కాదు. అయితే, నాన్-ఇంజనీరింగ్ నిర్మాణాలు ప్రతి ప్రాంతం పై ప్రభావం చూపిస్తాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రమాద తీవ్రత తగ్గించడానికి అమలు చేయాల్సిన చర్యలు రూపొందించడానికి శాస్త్రీయ, ఇంజనీరింగ్ పరిష్కార మార్గాలను అన్వేషించాల్సి ఉంటుంది.

భూకంపం వల్ల కలిగే ప్రకంపనాలు తట్టుకుని నిలబడ కలిగే భవనాలు/ మౌలిక సదుపాయాలు/ నివాస గృహాలను నిర్మించడానికి భూకంప ప్రభావిత ప్రాంతాల్లో అధ్యయనం చేయాల్సి ఉంటుంది. భూకంప లేదా భూకంపాలకు గురయ్యే ప్రాంతాలను భౌగోళిక, భౌగోళిక లక్షణాలకు సంబంధించి జోన్‌లుగా విభజించే మైక్రో జోనేషన్ అధ్యయనం నిర్వహిస్తారు. దీనివల్ల సంబంధిత ప్రాంతంలో వివిధ ప్రదేశాలలో భూకంప ప్రమాదాలను గుర్తించి ఆస్తి, ప్రాణ నష్టాలు తగ్గించడానికి చర్యలు రూపొందించవచ్చు.

దేశంలో భూకంప పర్యవేక్షణ బాధ్యతను భూ శాస్త్ర మంత్రిత్వ శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ నిర్వర్తిస్తోంది. దేశవ్యాప్తంగా యంత్రాంగం కలిగి ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ దేశం వివిధ ప్రాంతాలలో నెలకొల్పిన 152 అబ్జర్వేటరీలను నిర్వహిస్తూ భూకంపాలను అధ్యయనం చేస్తున్నది. దేశం, దేశం చుట్టుపక్కల సంభవిస్తున్న భూప్రకంపనలు గుర్తించే సామర్థ్యం నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ కలిగి ఉంది. 3.0 తీవ్రత కలిగిన భూకంపాలను కూడా గుర్తించే సామర్థ్యం సంస్థ కలిగి ఉంది . దేశంలో భూకంప పర్యవేక్షణ సామర్థ్యాన్ని మరింతగా పెంచేందుకు వచ్చే 2 నుంచి 3 ఏళ్లలో మరో 100 కొత్త అబ్జర్వేటరీలను ఏర్పాటు చేయాలని కేంద్రం యోచిస్తోంది.

ఈ సమాచారాన్ని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్ర మంత్రిత్వ శాఖ సహాయ (స్వతంత్ర బాధ్యత) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో అందించారు.

# వరంగల్‌లో అల్టిగ్రీన్ నూతన రిటైల్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రం ప్రారంభం




వరంగల్, మార్చి 17:భారతదేశంలో సుప్రసిద్ధ వాణిజ్య విద్యుత్ వాహన తయారీదారు అల్టిగ్రీన్ నేడు తమ బ్రాండ్ నూతన రిటైల్ ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని తెలంగాణాలోని వరంగల్‌లో ప్రారంభించింది. ఇది భారతదేశంలో కంపెనీకి 24వ డీలర్‌షిప్. గతంలో ముంబై, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు లాంటి ప్రధానమైన మెట్రో నగరాలలో తమ డీలర్‌షిప్‌లను విజయవంతంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా అల్టిగ్రీన్ ఫౌండర్, సీఈఓ డాక్టర్ అమితాబ్ శరణ్ మాట్లాడుతూ? తెలంగాణాలో రామ్ ఎలక్ట్రిక్‌తో తమ భాగస్వామ్యం మరింత ధృడంగా చేసుకునే అవకాశం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. ఆటోమొబైల్ వ్యాపారంలో రామ్ ఎలక్ట్రిక్‌కు దశాబ్దాల అనుభవం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ ఈవీ విస్తరణను మరింత వేగవంతం చేయడంలో ఇది తోడ్పడుతుందన్నారు.

రామ్ ఎలక్ట్రిక్ యజమాని అమిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వాహన పర్యావరణ వ్యవస్థను వేగవంతం చేయాలనే ప్రభుత్వ కార్యక్రమాలకు తోడ్పాటునందించడం పట్ల సంతోషంగా ఉన్నానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఈవీ, ఇంధననిల్వ విధానం రాష్ట్రంలో ఈవీ కంపెనీల కోసం స్నేహపూర్వక వాతావరణం సృష్టించనుందన్నారు. అల్టిగ్రీన్‌తో వరంగల్‌లో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల ఆనందంగా ఉన్నామన్నారు. కార్బన్ రహిత రవాణాను వేగవంతం చేయాలనే లక్ష్యంకు మద్దతు అందించనున్నామని తెలిపారు


ఆహ్వానం
కవిసంధ్య
కవిసంధ్య, సాహిత్య సాంస్కృతిక సంస్థ
యానాం - హైదరాబాద్
ప్రపంచ కవితా దినోత్సవం - 2023
19 మార్చి 2023, ఆదివారం సా॥ 5 గం॥ లకు డా॥ జె.బాపురెడ్డి వేదిక, తెలుగు విశ్వవిద్యాలయం కమిటీ హాలు

ముఖ్య అతిథి
శ్రీ కె.శివారెడ్డి
సరస్వతీ సమ్మాన్ పురస్కార గ్రహీత, ప్రముఖకవి

అధ్యక్షులు
శ్రీ వాడ్రేవు చిన వీరభద్రుడు
ఐ.ఎ.ఎస్ (రి) ప్రముఖ కవి, విమర్శకులు

ఆహ్వాన ప్రసంగం
డా॥ శిఖామణి
అధ్యక్షులు, కవిసంధ్య

గౌరవ అతిథి, ప్రత్యేక ప్రసంగం
శ్రీ దర్భశయనం శ్రీనివాసాచార్య
ప్రముఖ కవి, విమర్శకులు
అంశం : కవిత్వం - ప్రాసంగికత

ఆత్మీయ అతిథులు
డా॥ నందిని సిధారెడ్డి
తెలంగాణ సాహిత్య అకాడెమీ పూర్వ అధ్యక్షులు
శ్రీ తుల్లిమల్లి విల్సన్ సుధాకర్
ప్రముఖ కవి, పూర్వ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, ఇండియాటూరిజం.

కవి సత్కారం
డా॥ యాకూబ్, వ్యవస్థాపక అధ్యక్షులు, కవి సంగమం

కవి సమ్మేళనం
అధ్యక్షులు
శ్రీ సుధామ
ప్రముఖ కవి, రచయిత, ఆకాశవాణి ప్రయోక్త,
శ్రీ కొప్పర్తి
ప్రముఖ కవి, విమర్శకులు

ముఖ్య అతిథి
డా॥ ఏనుగు నరసింహారెడ్డి
అడిషనల్ కలెక్టర్, మేడ్చెల్ జిల్లా.

సమన్వయ కర్తలు
శ్రీ చీకోలు సుందరయ్య
ప్రముఖ సాహితీవేత్త, రంజని, పూర్వ అధ్యక్షులు
శ్రీ సి.ఎస్. రాంబాబు
ప్రముఖ కవి, ఆకాశవాణి ప్రయోక్త

పాల్గొను కవులు
విమల, ప్రసాదమూర్తి, శీలాసుభద్రాదేవి, ఆశారాజు, ముకుంద రామారావు, శిలాలోలిత, యార్లగడ్డ రాఘవేంద్రరావు, అయినంపూడి శ్రీలక్ష్మి, నాళేశ్వరం శంకరం, హెచ్చార్కె, ఘంటశాల నిర్మల, దెంచనాల శ్రీనివాస్, చల్లా రామఫణి, కందుకూరి శ్రీరాములు, కుప్పిలి పద్మ, అరణ్యకృష్ణ, కోడూరి విజయ్ కుమార్, స్వాతి శ్రీపాద, పి.శ్రీనివాసగౌడ్, కోయి కోటేశ్వరరావు, రేణుకా అయోల, డా॥ జి.వి. రత్నాకర్, దేశరాజు, పసునూరి రవీందర్, కొమ్మవరపు విల్సన్‌రావు, నస్రీన్‌ఖాన్, పరమాత్మ, జల్ది విద్యాధరరావు, వి.ఎస్.ఆర్.ఎస్. సోమయాజులు, [redacted] ఎ.వి.వీరభద్రాచారి

# డీప్ ఓషన్ మిషన్ & సముద్ర వనరుల అధిక వినియోగం

న్యూఢిల్లీ, మార్చి 17:డీప్ ఓషన్ మిషన్ వల్ల సముద్ర వనరులను కార్పొరేట్ సంస్థలు అధికంగా దోపిడీ చేయలేవు, దేశంలోని మత్స్యకారుల జీవనోపాధిని ఇది ప్రభావితం చేయదు. లోతైన సముద్ర జలాల్లో ఉండే వనరులను అన్వేషించడం, వాటిని సుస్థిరంగా ఉపయోగించుకోవడం కోసం సాంకేతికతలను అభివృద్ధి చేయడం డీప్ ఓషన్ మిషన్ లక్ష్యం. కొత్త వనరులను గుర్తించడం, భవిష్యత్తులో వాటిని వినియోగించుకోవడానికి సరిపడా సాంకేతికతను అభివృద్ధి చేయడానికి డీప్ ఓషన్ మిషన్‌ను రూపొందించడం జరిగింది. తద్వారా అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విస్తృత చర్చల తర్వాత డీప్ ఓషన్ మిషన్‌ను రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రూపొందించేటప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిపుణులతో సంప్రదింపులు జరిగాయి.

డీప్ ఓషన్ మిషన్ అనేది నీలి ఆర్థిక వ్యవస్థకు సంబంధించినది. చేపల పెంపకం, పర్యాటకం ఉ సముద్ర రవాణా, పునరుత్పాదక శక్తి, ఆక్వాకల్చర్, సముద్ర గర్భ కార్యకలాపాలు, సముద్ర జీవసాంకేతికత వంటి నీలి ఆర్థిక వ్యవస్థలోని విభాగాలకు డీప్ ఓషన్ మిషన్ కార్యకలాపాలు సాయపడతాయి.

శాస్త్ర, సాంకేతికత, భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డా. జితేంద్ర సింగ్ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

# భారత్-బంగ్లా 'ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్'కు వర్చువల్ మార్గంలో

న్యూఢిల్లీ, మార్చి 17:భారత్-బంగ్లా 'ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్'కు 2023 మార్చి 18న భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:00 గంటలకు రెండు దేశాల ప్రధానమంత్రులు శ్రీ నరేంద్ర మోదీ, షేక్ హసీనా వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా సంయుక్త ప్రారంభోత్సవం చేస్తారు. ఇది రెండు దేశాల సరిహద్దుల మీదుగా నిర్మించనున్న తొలి ఇంధన పైప్‌లైన్ కావడం ఈ సందర్భంగా గమనార్హం. భారత కరెన్సీలో రూ.377 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో బంగ్లాదేశ్ వాటా రూ.285 కోట్లు కాగా, భారత్ ఆ మొత్తాన్ని తనవాటా ఆర్థిక సాయం కింద అందజేస్తుంది.

ఈ పైప్‌లైన్ ఏడాదికి మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటిపిఏ) హై స్పీడ్ డీజిల్ రవాణా సామర్థ్యంగలది కాగా, తొలివిడతలో ఉత్తర బంగ్లాదేశ్‌లోని ఏడు జిల్లాలకు ఇంధన సరఫరా చేస్తుంది. భారత్ ? బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్ కార్యకలాపాల ప్రారంభంతో భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు సుస్థిర, విశ్వసనీయ, చౌక, పర్యావరణహిత రవాణా పద్ధతిలో హై స్పీడ్ డీజిల్ సరఫరా అవుతుంది. దీంతోపాటు రెండు దేశాల మధ్య ఇంధన భద్రత సహకారం మరింత విస్తరిస్తుంది.

# 'జెఫ్రీ బావా: ఇటీజ్ ఎసెన్షియల్' పేరిట ప్రదర్శన ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 17:జాతీయ ఆధునిక చిత్రకళ ప్రదర్శనశాల, న్యూఢిల్లీలోని శ్రీలంక హై-కమిషన్ సంయుక్తంగా కొలంబోలోని జెఫ్రీ బావా ట్రస్ సహకారంతో మార్చి 17న 'జెఫ్రీ బావా: ఇటీజ్ ఎసెన్షియల్' పేరిట చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించనున్నాయి. ఈ ప్రదర్శన 2023 మార్చి 17 నుంచి మే 7వ తేదీ దాకా కొనసాగనుండగా సోమవారం మినహా రోజూ ఉదయం 11:00 నుంచి సాయంత్రం 6:30 గంటలదాకా సందర్శకులను అనుమతిస్తారు.

శ్రీలంక వాస్తు నిపుణుడు జెఫ్రీ బావా స్వీయానుభవ సహిత కళాఖండాల నుంచి సేకరించిన చిత్రాలతో ఈ తొలి కీలక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. భారత-శ్రీలంక దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవం నేపథ్యంలో రెండు దేశాల మధ్య సాంస్కృతిక ఆదానప్రదాన కార్యక్రమంలో భాగంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఆలోచనలు, రేఖాచిత్రాలు, భవనాలు, ప్రదేశాలు వగైరాలతో సంబంధమున్న చిత్రాలు ఇక్కడ ప్రదర్శించబడతాయి. ఈ సందర్భంగా బావా తన వాస్తు నిపుణుడి వృత్తిలో చిత్రాలను ఏ విధంగా అన్వయింపజేశారో సందర్శకులు అన్వేషించవచ్చు. ఈ మేరకు బావా భాండాగారం నుంచి 120కిపైగా చిత్రాలను ప్రదర్శిస్తారు. ఇందులో తన పర్యటనల సమయంలో ఆయన స్వయంగా తీసిన ఫొటోలతోపాటు నిర్మాణ రూపం దాల్చని వాస్తు డిజైన్ల విభాగం కూడా ఉంటుంది. ఈ ప్రదర్శన తొలుత శ్రీలంకలోని కొలంబో నగరంలో 2022 ఫిబ్రవరి-ఏప్రిల్ నెలల మధ్యన నిర్వహించారు.

బావా నైపుణ్యాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు శ్రీలంక, యునైటెడ్ కింగ్‌డమ్, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, ఇండియా, బ్రెజిల్, సింగపూర్, జర్మనీ దేశాల్లోని పలు వేదికలపై నిర్వహించబడ్డాయి. అయితే, ప్రస్తుతం న్యూఢిల్లీలో నిర్వహిస్తున్నది భాండాగారంపై దృష్టి సారించిన తొలి ప్రదర్శన. అంతేకాకుండా ఆయన నైపుణ్యానికి సంబంధించి 2004 నుంచి అంతర్జాతీయంగా సాగిన ప్రదర్శనలపై తొలి పునశ్చరణ ప్రదర్శన. కాగా, జెఫ్రీ బావా ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన నిర్వహణలో భాగస్వామిగా కోహ్లర్ ఇండియా ఆర్థిక మద్దతు అందిస్తోంది. ప్రదర్శన సంబంధిత కార్యక్రమాలపై అదనపు సమాచారం, ప్రివ్యూలు, ప్రకటనలను bawaexhibition.comతోపాటు ngmaindia.gov.inలో చూడవచ్చు.


# గోధుమల 6వ ఇ-వేలం నిర్వహించిన భారత ఆహార సంస్థ

న్యూఢిల్లీ, మార్చి 17:గోధుమలు, గోధుమ పిండి ధరల నియంత్రణలో భాగంగా మార్కెట్ జోక్యంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) 15.03.2023న వారంవారీ గోధుమల 6వ ఇ-వేలం నిర్వహించింది. ఈ మేరకు 23 ప్రాంతాల్లోని 611 డిపోల నుంచి 10.69 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) గోధుమలను విక్రయానికి పెట్టింది. తదనుగుణంగా ఇ-వేలంలో పాల్గొన్న 970 మంది పాటదారులకు 4.91 'ఎల్ఎంటి' గోధుమలను విక్రయించింది.

ప్రస్తుత 6వ ఇ-వేలంలో అఖిలభారత ప్రాతిపదికన క్వింటాలుకు సగటు నిర్దిష్ట ధర రూ.2140.46 కాగా, సగటు అమ్మకపు ధర రూ.2214.32/క్వింటా వంతున పలికింది. ప్రస్తుత 6వ వేలంలో 100 నుంచి 499 మెట్రిక్ టన్నుల మధ్య పరిమాణానికి గరిష్ఠ డిమాండ్ ఉండగా, తర్వాతి స్థానాల్లో 500-999 మెట్రిక్ టన్నులు, 50-100 మెట్రిక్ టన్నుల మధ్య గరిష్ఠ డిమాండ్ ఉంది.

గోధుమల తొలి వేలం 2023 ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించగా, 9.13 లక్షల మెట్రిక్ టన్నులను 1016 మంది పాటదారులకు వెయిటెడ్ సగటు ధర రూ.2474/క్వింటా వంతున విక్రయించారు. ఆ తర్వాత 2023 ఫిబ్రవరి 15 రెండో వేలంలో 3.85 'ఎల్ఎంటి' పరిమాణాన్ని 1060 మంది పాటదారులకు సగటు ధర రూ. 2338/క్వింటా వంతున అమ్మారు. ఇక 3వ ఇ-వేలంలో 5.07 'ఎల్ఎంటి' గోధుమలను 875 పాటదారులకు రూ.2173/క్వింటా వంతున, 4వ ఇ-వేలంలో 5.40 'ఎల్ఎంటి'లను 1049 మంది పాటదారులకు సగటు ధర రూ.2193.82/క్వింటా వంతున, 5వ ఇ-వేలంలో 5.39 'ఎల్ఎంటి'లను 1248 మంది పాటదారులకు సగటు ధర రూ.2197.91/క్వింటా వంతున విక్రయించారు. కాగా, 5వ ఇ-వేలం సమయానికి 28.86 'ఎల్ఎంటి' గోధుమలను విక్రయించగా, 14.03.2023నాటికి కొనుగోలుదారులు 23.30 'ఎల్ఎంటి'లను తరలించుకు వెళ్లారు.

ప్రస్తుత 6వ ఇ-వేలం తర్వాత 45 'ఎల్ఎంటి' గోధుమల మొత్తం కేటాయింపులో దేశీయ బహిరంగ మార్కెట్ విక్రయ పథకం (ఒఎంఎస్ఎస్-డి) కింద సంచిత విక్రయం 33.77 'ఎల్ఎంటి'కి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా గోధుమలు, పిండి ధరలు అదుపులోకి వచ్చినట్లయింది. ఈ విక్రయం ప్రభావంతో భవిష్యత్తులో ఈ పథకం కింద గోధుమల బహిరంగ అమ్మకాలకు నిర్వహించే టెండర్లలో ధరలు స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది.


# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే- కరీంనగర్ సీపీ



కరీంనగర్, మార్చి 17: మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి మద్యం తాగిన వారు మృతి చెందడంతో పాటు ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోతున్నా రన్నారు. ఇకపై కమిషనరేట్ పరిధిలో తరచూ బ్రీత్ అనలైజర్ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు శ్రీనివాస్, చంద్రమోహన్, ఏసీపీలు కరుణాకర్ రావు, శ్రీనివాసరావు, ప్రతాప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మిల్లర్ బోల్తా.. మహిళ మృతి

నల్గొండ, మార్చి 17: తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామం వద్ద మిల్లర్ వర్కర్లు స్లాబ్ పోసే మిషన్ ఉదయం 6:30 ప్రాంతంలో 12 మంది బృందంతో నాగసముద్రాలు గ్రామంలో స్లాబ్ పోయడానికి బయలుదేరింది. అయితే గ్రామం దాటి నల్లగొండ పోలంపల్లి మధ్యలో కోళ్ల ఫారాల దగ్గర చేరుకునేసరికి ఎదురుగా లారీ రావడంతో వన్ సైడ్ టైరు దింపడం వల్ల ట్రాక్టర్ పక్కనున్న పొలంలో బోల్తా పడి మహిళ అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఈ ఘటనలో మరికొంత మందికి గాయాలు కావడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన మహిళ ఉప్పరపు రేణుక (40), ఆమె కు భర్త రాజయ్య, ఇద్దరు కొడుకులున్నారు. రేణుక కుటుంబం చాలా నిరుపేద కుటుంబం. రోజు కూలీ చేసుకుంటే కానీ కుటుంబం గడవని పరిస్థితి.

ఈ ప్రమాదానికి గల ముఖ్య కారణం నల్లగొండ నుండి పోలంపల్లికి గత సంవత్సరం క్రితం రోడ్డు ప్యాచ్ వర్క్ కింద వేయడం జరిగింది. సింగిల్ రోడ్డే కానీ.. ఇరువైపులా మట్టి పోయలేదు. కాంట్రాక్టర్ కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు.. నిర్లక్ష్యంగా వ్యవహరించారు.. తారు రోడ్డు పక్కన ఇరువైపులా గుంతలమయమై వరి పొలాలకు వెళ్లే వారు పడిపోయే పరిస్థితులున్నాయి. దానికి తోడు ఇరువైపులా చెట్లు మూలమలుపుల వద్ద దట్టంగా ఉన్నాయి. ఈ కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పుడు ప్రాణమే పోయింది. కావున కాంట్రాక్టర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ కుటుంబానికి కాంట్రాక్టర్ వద్ద నుండి రూ.50లక్షలు ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను కూడా తొలగించాలని కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి ఎర్రబెల్లి




మహబూబాబాద్, మార్చి 17:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎవరూ ఊహించని విధంగా గ్రామాల అభివృద్ధి జరిగిందని రాష్ట్ర పంచాయతీ ఓరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం అమర్ సింగ్ తండా, జీకే తండాలలో గ్రామపంచాయతీ భవనాలు, చౌకధరల డిపోలను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్(అఓ ఐఅఖీ) నేతృత్వంలో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించామని , రోడ్లు, నీరు, విద్యుత్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని వివరించారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు.

రూ.20 కోట్లతో చీకటయపాలెం నుంచి అమర్ సింగ్ తండా మీదుగా హరిపిరాల వరకు డబుల్ రోడ్డు, అమర్ సింగ్ తండా 25 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో యువతులకు కుట్టు మిషన్ల శిక్షణ అందిస్తూ వారికి ఉచితంగా కుట్టు మిషన్లను అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఆర్డీవో రమేశ్, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం సంత ఏ రెండు కోట్ల 39 లక్షల, యాభై వేలు

కామేపల్లి, మార్చి 17 : ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత రాష్ట్రంలోనే పేరు గాంచింది. పేరుకు తగ్గట్టుగా వేలంపాట కూడా అంతే రీతిలో చోటుచేసుకుంది. శుక్రవారం పంచాయతీరాజ్ అధికారుల సమక్షంలో పశువుల సంత ప్రాంగణంలో పండితాపురం గ్రామంలో సంత వేలంపాట గ్రామ సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి అధ్యక్షతన కొనసాగింది. తొలుత పాటదారులు ఒక్కొక్కరు రూ.35లక్షలు డిపాజిట్ చేశారు. మొత్తం ఏడుగురు వ్యక్తులు ధరావత్ నాగేశ్వరావు, భూక్య వీరన్న, భూక్య నాగేంద్రబాబు, బానోతు శంకర్, ధరావత్ ఉపేందర్, భూక్య రామకృష్ణ సందీప్ నాయక్ లు పాటలో పాల్గొన్నారు. మద్దతు ధర రూ.2 కోట్ల 16 లక్షల 6వేలు(2,1 6,0,600 0)మద్దతు ధరను పంచాయతీ అధికారులు ప్రకటించారు.

అనంతరం సంత వేలంపాట కొనసాగింది. ధరావత్ నాగేశ్వరరావు భూక్య వీరన్నల మధ్య ఉత్కంఠ భరితంగా పాట కొనసాగింది. పాటలో పదివేలు పెంచుకుంటూ పోటీదారులు పోటీపడ్డారు. చివరికి ధరావత్ నాగేశ్వరరావు రెండు కోట్ల 39 లక్షల 50 వేలకు(2,39,50,000) పాట పాడి సంత వేలంను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా నిబంధనల ప్రకారం లోబడి పనిచేయా లని అధికారులు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సింగరేణి సీఐ వెంకటేశ్వర్లు, కామేపల్లి, కారేపల్లి ఎస్సై లు కిరణ్ కుమార్, రామారావుల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీపీవో ఇంజం అప్పారావు, డీఎల్ పీవో పుల్లారావు, కామేపల్లి ఎంపీడీవో సిలార్ సహేబ్, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ నాయక్, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో జోష్...వైసీపీ పరేషాన్ ...23న ఏం జరగనుంది...?

అమరావతి మార్చ్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీలో మరో సారి 23 నంబర్ కి ఎక్కడ లేని ప్రాధాన్యత ఏర్పడబోతోంది. 2019లో మే 23న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. వైసీపీకి 151 సీట్లు దక్కాయి. టీడీపీకి కేవలం 23 సీట్లు మాత్రమే లభించాయి. దాన్ని చూసిన జగన్ తనదైన శైలిలో నిండు అసెంబ్లీలో విశ్లేషించారు. మీకు దేవుడు ఇచ్చిన తీర్పు ఇది అంటూ చంద్రబాబు ఎదురుగానే నిండు సభలో చెప్పాల్సింది చెప్పేశారు.ఇపుడు మరో 23 వస్తోంది.

అదే మార్చి 23. ఆ రోజున ఏమి జరగనుంది అంటే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు. ఏపీ శాసనమండలిలో ఈ కోటా కింద ఏడు సీట్లు ఖాళీ అవబోతున్నాయి. వాటిని భర్తీ చేయడానికి నిర్వహించే ఈ ఎన్నికలో అధికార పక్షమైన వైసీపీ మొత్తం ఏడుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించేసింది. తమవే ఆ సీట్లు అనుకుంది. పోటీ ఉండదని ఏకగ్రీవం అని కూడా భావించింది.అయితే టీడీపీ చివరి నిముషంలో ఇచ్చిన బిగ్ ట్విస్ట్ మూలంగా ఇపుడు ఎన్నిక జరుగుతోంది. పంచుమర్తి అనూరాధ అనే బీసీ మహిళతో టీడీపీ నామినేషన్ దాఖలు చేయించింది. నిజానికి లెక్క ప్రకారం చూస్తే ఈ సీటు టీడీపీకి దక్కాల్సిందే. ఆ పార్టీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కానీ టీడీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీ వైపు రావడంతో ఆ సంఖ్య 19కి పడిపోయింది.అలా టీడీపీకి పోటీ చేసే సంఖ్యాబలం లేదు అని భావించడంతోనే చొరవ చేసి మరీ వైసీపీ ఏడుగురినీ బీ ఫారాలు ఇచ్చి మరీ నిలబెట్టేసింది. ఇపుడు చూస్తే చంద్రబాబు రాజకీయ చాణక్యంతో ఎన్నికలకు తెర లేచింది. అసెంబ్లీలో చూస్తే వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. నలుగురు టీడీపీ ఎమ్మెల్యేల మద్దతు ఒక జనసేన ఎమ్మెల్యే సపోర్ట్ ఉన్నాయి. ఇలా 156 మంది వైసీపీ వైపు ఉన్నట్లుగా లెక్క అయితే తేలుతోంది.కానీ ఇందులో నుంచి రెబెల్ ఎమ్మెల్యేలు అయిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆనం రామనారాయణరెడ్డిని లెక్క నుంచి పక్కన పెట్టాలని అంటున్నారు. అదే జరిగితే వైసీపీకి ఇద్దరు ఎమ్మెల్యేల కొరత ఏర్పడుతుంది. అదే విధంగా మరో ఇద్దరు ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని టాక్ నడుస్తోంది. అంటే ఏ నలుగురు ఎమ్మెల్యేలను టీడీపీ నుంచి తెచ్చారో ఆ నలుగురు సరిగ్గా వెళ్ళి టీడీపీకి చివరి నిముషంలో మద్దతు ఇస్తే చాలు వైసీపీ నిలబెట్టిన ఏడవ ఎమ్మెల్సీ అభ్యర్ధి పరాజయం బాట పడతారు.ఇక పట్టిందల్లా బంగారం అని నాలుగేళ్ళుగా బిందాస్ గా ఉన్న వైసీపీకి తాజాగా జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు కళ్ళు తెరిపించాయని అంటున్నారు. దాంతో అతి ధీమాకు పోతే పరువు పోతుందన్న కలవరంతో ఇపుడు వైసీపీ అలెర్ట్ అయింది అని అంటున్నారు. తమ వైపున ఉన్న ఎమ్మెల్యేలు అందరితోనూ ఈ నెల 23కి ముందే మాక్ ఓటింగ్ నిర్వహించి మరీ తమ బలం ఎంతో పూర్తిగా బేరీజు వేసుకోవడమే కాకుండా ఎప్పటికపుడు చెక్ చేసుకుంటూ అసలు ఓటింగ్ కి వెళ్ళాలని చూస్తున్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పరాభవం ఒక ఎత్తు అయితే ఎమ్మెల్యే కోటాలో నిలబెట్టిన ఏడుగురు ఎమ్మెల్సీలలో ఒకరు కనుక ఓడిపోతే అది మరింత దెబ్బ అవుతుందని పైగా బాబు చాణక్యం గెలిచి సవాల్ చేసే సీన్ వస్తుందని వైసీపీలో కలవరం అయితే మొదలైంది. మరి ఈ నెల 23న ఏమి జరుగుతుందో చూడాలి. నిజానికి ఇది టీడీపీకి యాంటీ నంబర్ అని వైసీపీ సెటైర్లు వేస్తోంది. ఇపుడు ఈ నంబర్ చేసే మ్యాజిక్ ఏ పార్టీని హర్ట్ చేస్తుందో వేచి చూడాల్సిందే అని అంటున్నారు.

# ఒక్క నిరుద్యోగికి కూడా అన్యాయం జరగనివ్వం.. ఆందోళన అవసరం లేదు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 17: రాష్ట్రంలోని ఒక్క నిరుద్యోగికి కూడా అన్యాయం జరగనివ్వమని బీఆర్ఎస్( ఃఖీూ ) వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్( ఖఖీ ) స్పష్టం చేశారు. ఉద్యోగార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగకూడదని గ్రూప్ -1 ప్రిలిమ్స్( ఉతీనీబీజు -1 ఖతీవశ్రీతిఎఐ ) పరీక్షను రద్దుచేయాలని టీఎస్‌పీఎస్సీ( ుాఖుాఅ ) కీలక నిర్ణయం తీసుకుందని కేటీఆర్ తెలిపారు. ఇది బాధాకరమైన నిర్ణయం అయినప్పటికీ తప్పలేదని.. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. టీఎస్‌పీఎస్సీ ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. ఒకవైపు ప్రభుత్వం స్పందించిన పారదర్శక తీరును పట్టించుకోకుండా కేవలం మొత్తం వ్యవహారాన్ని స్వార్థ రాజకీయాలకు వాడుకోవాలని దుర్మార్గమైన ప్రయత్నాన్ని బీజేపీ మానుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు. ప్రతిసారి తమ స్వార్థ రాజకీయాలకు సమాజంలో చిచ్చుపెట్టే అలవాటు బీజేపీకి కొత్త కాదని, ఈ వ్యవహారాన్ని సైతం బీజేపీ శాంతి భద్రతల సమస్యగా మార్చే కుట్ర చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు.

### ఉద్యోగార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదు..

తెలంగాణ రాష్ట్రంలోని యువకులు, విద్యార్థులు టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల భర్తీ విషయంలో ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మరొకసారి కేటీఆర్ విజ్ఞప్తిచేశారు. ఇప్పటికే మా ప్రభుత్వం ఇచ్చిన హామీ కన్నా రెండింతలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగ యువత పట్ల తన నిబద్ధతను చాటుకున్నదన్నారు. తెలంగాణ యువతకే 95 శాతం ఉద్యోగాలు దక్కాలన్న సమున్నతమైన ఆశయంతో ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చిందని, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని మంత్రి తెలిపారు.

### యువత చైతన్యంతో వ్యవహరించాలి..

ఒక వ్యక్తి వలన జరిగిన దురదృష్టకరమైన సంఘటన బాధాకరమన్నారు కేటీఆర్. ఎనిమిది సంవత్సరాలుగా ఒక్క ఆరోపణ లేకుండా వేలాది ఉద్యోగాలు భర్తీచేసిన మన పబ్లిక్ సర్వీసు కమిషన్ యూపీఎస్సీతోపాటు అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల నియామక ప్రక్రియలో ఒక్క నిరుద్యోగికి కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని భరోసా ఇస్తున్నామన్నారు. అయితే ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకోవాలనుకుంటున్న కుటిల రాజకీయ పార్టీల అసలు నైజాన్ని, మొసలి కన్నీరుని గుర్తించి చైతన్యంతో వ్యవహరించాలని విద్యార్థికి, యువతకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్ర యువత ప్రయోజనాలు కాపాడుతాం..

భవిష్యత్తులో ఇలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా, అవసరమైన కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలని, ఇందుకు సంబంధించి అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అందిస్తామని కేటీఆర్ తెలిపారు. తమ ప్రభుత్వం రాష్ట్ర యువత ప్రయోజనాలు కాపాడటం కోసం అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తుందని, వారిపట్ల తమ నిబద్ధతను గుర్తించాలని కేటీఆర్ కోరారు.

# ప్రతిపాదనలు పంపితే విద్యసంస్థలకు గ్రాంటు మంజూరు

## -కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్



న్యూ డిల్లీ మార్చ్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ );హాస్టళ్ళకు, గురుకుల పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే వెంటనే కేంద్ర ప్రభుత్వం బాలుర కాలేజీ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలకు 60 శాతం, బాలికల కాలేజీ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలకు 80 శాతం గ్రాంటు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్, హాస్టళ్ళ నిర్వహణ, గురుకుల పాఠశాలల నిర్వహణ, బీసీ కార్పొరేషన్ రుణాలు లాంటి పలు పథకాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంటు ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బీధ మస్తాన్ రావు నేడు కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ తో కలిసి చర్చలు జరిపారు.కేంద్ర ప్రభుత్వం బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధికి ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదు. పైగా రాష్ట్రాలు అమలు చేస్తున్న స్కీములకు గ్రాంటు ఇవ్వడం లేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ పథకం, స్కాలర్షిప్ పథకం కు 60 శాతం గ్రాంటు ఇవ్వాలి. అలాగే హాస్టళ్ళు, గురుకుల పాఠశాల నిర్వహణ పథకముకు 60 శాతం గ్రాంటు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 370 బిసి కాలేజీ హాస్టళ్ళు, 134 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణలో 290 బీసీ కాలేజి హాస్టళ్ళు, 280 బిసి గురుకుల పాఠశాలలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. వీటికి స్వంత భవనాలు నిర్మించడానికి 80 శాతం గ్రాంటు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అలాగే జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా రెండు రాష్ట్రాలు నిర్వహిస్తున్న బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 56 బీసీల కుల కార్పొరేషన్లు కొనసాగుతున్నాయి. తెలంగాణలో రెండు బీసీ కార్పొరేషన్లు 12 బీసీ కుల ఫెడరేషన్లు కొనసాగుతున్నాయి. వీటి ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఒక లక్షా నుండి 20 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.ఈ ప్రతినిధి వర్గంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంగళరావు, బీసీ నాయకులు గుజ్జ కృష్ణ, రాంచంద్రయ్య తదితరులు ఉన్నారు.

# వైసీపీ వర్సెస్ టీడీపీ : విశాఖ కేంద్రంగా కొత్త రాజకీయం షురూ !

అమరావతి మార్చ్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );విశాఖ ఇపుడు ఏపీలో హాట్ టాపిక్ గా ఉన్న సిటీ. 2019 దాకా విశాఖ ఏపీలో మెగా సిటీ మాత్రమే. విజయవాడ రాజకీయ రాజధానిగా ఉంటూ వచ్చింది. అమరావతిని అసలైన రాజధానిగా నాటి టీడీపీ ప్రభుత్వం ప్రకటించింది. వైసీపీ అధికారంలోకి వస్తూనే మూడు రాజధానుల అజెండాను నెత్తిన ఎత్తుకుంది. అదే టైం లో అనూహ్యంగా విశాఖ వైపు జగన్ చూసారు. నిజానికి వైసీపీ 2014లో అధికారంలోకి వస్తే ప్రకాశం జిల్లా పరిసర ప్రాంతాలలో రాజధాని ఏర్పాటు చేస్తారని ప్రచారం సాగింది.అయితే మూడు రాజధానుల ముచ్చటను వైసీపీ తెచ్చిపెట్టింది. నిజానికి ఇది గత మూడేళ్ళుగా వినిపిస్తున్న పాత మాటే. మొదట్లో అయితే విశాఖ ప్రజానీకం ఎంతో కొంత ఆసక్తిని ప్రదర్శించారు కానీ రాను రానూ ఆ ఇంటరెస్ట్ తగ్గిపోతూ వచ్చింది. విశాఖ రాజధాని నినాదంతో 2021లో జరిన విశాఖ మేయర్ సీటుని గెలుచుకున్న వైసీపీ రెండేళ్ళు గడచినా ఆ దిశగా ఎలాంటి యాక్షన్ ప్లాన్ రెడీ చేయలేకపోయింది.మరో వైపు విశాఖ కేంద్రంగా పెట్టుబడులు వస్తాయని ఊదరగొట్టడమే కానీ జరిగినదైతే ఇసుమంత లేదు. దాంతో రీసెంట్ గా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పేరిట విశాఖలో భారీ ఎత్తున సదస్సు నిర్వహించి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని ప్రచారం చేసుకున్నా విశాఖ సహా ఉత్తరాంధ్రా పట్టభద్రులు యువత అసలు కనికరించలేదు.మరో వైపు చూస్తే విశాఖ చుట్టూ వైసీపీ తిప్పుతున్న రాజకీయం బూమరాంగ్ అయిందని తాజా ఎమ్మెల్సీ ఫలితాలు నిరూపించాయి. ఇంకో వైపు విశాఖను అభివృద్ధి కేంద్రంగా చేస్తామని చంద్రబాబు చెబుతున్న మాటలు చేస్తున్న ప్రచారానికి జనాల నుంచి మద్దతు దక్కుతోంది అని అంటున్నారు. విశాఖను రాజధానిగా కంటే నంబర్ వన్ సిటీగా ఉపాధి కేంద్రంగా మార్చాలన్నదే యువత ప్రధాన డిమాండ్.అందుకే వారు కట్టకట్టుకుని మరీ వైసీపీని ఓడించేశారు అని అంటున్నారు. ఈ పరిణామాలు ఇలా ఉండగా విశాఖ నుంచి ఈ ఉగాది ముహూర్తాన పాలన ప్రారంభిస్తామని చెప్పిన సీఎం జగన్ దాని కాస్తా జూలైకి వాయిదా వేశారు. అంటే మరో నాలుగు నెలల టైం అన్న మాట. ఇపుడు ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఫలితాలు చూసిన తరువాత విశాఖను ఫోకస్ చేస్తూ సీమను పక్కన పెట్టడం పట్ల ఆ వైపు నుంచి వస్తున్న అసంతృప్తితో ఎమ్మెల్సీ ఎన్నికలలో షాక్ ఇచ్చేస్తున్నాయి.దాంతో జగన్ విశాఖ రాజధాని అన్న మాట కానీ విశాఖ నుంచి పాలన కానీ ఎంతవరకూ ఆచరణలో ముందుకు సాగుతుంది అన్న చర్చ సాగుతోంది. జూలైలో విశాఖ నుంచి పాలన అన్నది వైసీపీ పెట్టుకున్న చివరి ముహూర్తంగానే భావిస్తున్నారు. అది కనుక అమలులోకి రాకపోతే మాత్రం వైసీపీ ఏలుబడిలో విశాఖ రాజధాని అన్న మాటను మరచిపోవచ్చు అంటున్నారు.ఇంకో వైపు చూస్తే ఉత్తరాంధ్రా ఓటర్ల మనోగతం ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా ఎంతో కొంత బయటపడిన నేపథ్యంలో టీడీపీ కూడా విశాఖ రాజధాని మీద గట్టిగానే అటాక్ చేస్తుంది అని అంటున్నారు. దానికి నాందిగా అయ్యన్నపాత్రుడు ఉత్తరాంధ్రా జగన్ని ఛీ కొట్టింది అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను తామే అభివృద్ధి చేస్తామని టీడీపీ నాయకులు గట్టిగా ఇక మీదట చెప్పబోతున్నారు.విశాఖను ఆర్థిక రాజధానిగా చేసి ఉత్తరాంధ్రా వెనకబాటుతనాన్ని టీడీపీ రూపుమాపుతుందని అంటున్నారు. ఇదిలా ఉండగా ఒక వైపు ఉత్తరాంధ్రా ఎమ్మెల్సీ ఫలితం వైసీపీకి యాంటీగా వస్తున్న నేపథ్యంలో విశాఖ ఆంధ్రా వర్సిటీ వద్ద గో బ్యాక్ సీఎం సర్.. అమరావతి రాజధానిని నిర్మించండి అంటూ రాసి ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.జన జాగరణ సమితి పేరిట వెలసిన ఈ ఫ్లెక్సీలు విశాఖలో దుమారం రేపుతున్నాయి. ఏయూ ఎంట్రీ గేట్ తో పాటు విశాఖలో ప్రధానమైన ప్రాంతాలలో సైతం జన జాగరణ సమితి పేరుతో ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు కావడం సంచలనం రేపుతోంది. దీని వెనక ఎవరు ఉన్నారన్న దాని పైన పోలీసులు ఆరా తీస్తున్నారు. జగదాంబ మద్దిలపాలెం సిరిపురం ఆశిల్ మెట్ట తదితర కూడళ్లలో పోస్టర్లు కూడా ఏర్పాటు చేసి మరీ వైసీపీ యాంటీ స్టాండ్ ని చాటారు.ఇక ఏయూ అధికారులు అయితే దీన్ని తొలగించారు. అనంతరం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశాఖ మన రాజధాని అక్కడ నుంచే పాలన అని జగన్ చెప్పి చాలా రోజులు అయింది. అయితే ఇపుడే ఎందుకు ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అది కూడా ఎమ్మెల్సీ ఫలితాలు ఒక వైపు వస్తూంటే మరో వైపు ఇలా చేయడం పట్ల చర్చ సాగుతోంది. మొత్తానికి విశాఖ చుట్టూ రాజకీయం కొత్త మలుపు తీసుకునే అవకాశాలు అయితే కనిపిస్తున్నాయి. మరి ఈ నేపథ్యంలో వైసీపీ ఏ రకంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తుంది అన్నది చూడాలని అంటున్నారు.


## ఆహ్వానము

వికాస వేదిక సాహిత్య సంస్థ - ఖమ్మం ఆధ్వర్యంలో **ఉగాది - 2023 కవి సమ్మేళనం**, నల్ల కృష్ణమూర్తి గారి **"స్ఫూర్తిస్వరాలు"** పుస్తక ఆవిష్కరణ, శైలజా శ్రీనివాస్ గార్ల తిరునగరి పురుషోత్తం, యడవల్లి పురుషోత్తం గార్ల మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారాలు-2023.కావున కవులకు, సాహిత్యాభిమానులకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము.

తేది : **22-03-2023 మధ్యాహ్నం 1 గంటలకు**
వేదిక : **హర్షిణి డవలపర్స్ కార్యాలయం, ఖమ్మం -3 (ఎఫ్.సి.ఐ. బైపాస్ రోడ్, సమ్మక్క - సారలమ్మ ద్వారము కింద నుండి)**

ఆహ్వానము : **కొంపెల్లి రామయ్యగారు**
సభాధ్యక్షులు : **గౌ॥ శ్రీ సాదనాల వేంకటస్వామినాయుడు గారు** సినీ గేయ రచయిత, నంది బహుమతి గ్రహీత

విశిష్ట అతిథులు : **గౌ॥ శ్రీ తోటపల్లి సృజన్ కుమార్ గారు**, యువ ఇంజనీర్, బిల్డర్ సంస్థ - సి.యం.డి.
**డా॥ గౌ॥ శ్రీమతి వేల్పుల విజేత గారు**, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ అధికారిణి
**గౌ॥ శ్రీ పారుపల్లి సురేష్‌గారు**, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత
**గౌ॥ శ్రీ డా॥ అల్లిక వేంకటేశ్వర్లుగారు**, హర్షిణి డవలపర్స్ అధినేత
**గౌ॥ శ్రీ మద్ది శ్రీనివాసరెడ్డిగారు** గోల్డ్ మెడలిస్ట్, ప్రముఖ న్యాయవాది
**గౌ॥ శ్రీ కె.అజయ్‌కుమార్ గారు**, మేనేజర్, పరిశ్రమలశాఖ, ఖమ్మంజిల్లా.
**గౌ॥ శ్రీ నల్ల కృష్ణమూర్తిగారు**, "స్ఫూర్తిస్వరాలు" పుస్తక రచయిత
**గౌ॥ శ్రీ మేడగాని శేషగిరిగారు**, కవి, గాయకులు

ఆత్మీయ అతిథులు: **గౌ॥ శ్రీమతి శైలజ శ్రీనివాస్‌గారు,**
**గౌ॥ శ్రీ ఆంగోతు జయవాసుగారు**
**గౌ॥ శ్రీ లెనిన్ శ్రీనివాస్‌గారు**
**గౌ॥ శ్రీ మలిశెట్టి కృష్ణమూర్తిగారు,**

**పురస్కార గ్రహీతలు**

గౌ॥ శ్రీ బుక్కా సత్యనారాయణ గారు, గౌ॥ శ్రీ నామవరపు కాంతేశ్వరరావుగారు, గౌ॥ శ్రీమతి గాజుల భారతి శ్రీనివాస్‌గారు, గౌ॥ శ్రీ యం.డి.జహీరుద్దీన్ గారు, గౌ॥ శ్రీ రెంటాల చిన్న హుస్సేన్‌గారు

వందన సమర్పణ : కొత్త శంకర్‌రెడ్డి గారు

**వికాస వేదిక సాహిత్య సంస్థ, ఖమ్మం**


# ప్రజల బాగోగులు,పేదరిక నిర్మూలనకు అహర్నిశలు కృషి చేస్తా

## - న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానం



హైదరాబాద్ మార్చ్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సికింద్రాబాద్, రసూల్ పుర గంగపుత్ర సంఘం కార్యాలయంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, రక్షక్ దళ్ చైర్మన్ ఉదయ్ కుమార్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు బైరి ఎల్లయ్యలను గంగపుత్ర సంఘం ఆద్వర్యలో ఘనంగా శాలువా పూలగుచ్చంతో సన్మానించారు. ఈ సందర్భంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజల బాగోగుల కోసం, పేదరిక నిర్మూలన కోసం, గ్రామాల అభివృద్ధి కోసం, సంఘాల అభివృద్ధి కోసం , ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం కోసం, ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేయడానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందని తెలియజేస్తూ అనుబంధ సంస్థలతో ఎప్పుడు కలిసి ప్రజా సమస్యల నిర్మూలన కోసం పోరాడుతుందని తెలియజేశారు.

గంగపుత్ర సంఘంతో పాటు అన్ని కుల సంఘాల వారి అభివృద్ధి కోసం , ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపయోగిస్తాడని అహర్నిశలు కష్టపడతాడని అందుకు తనపై గంగపుత్ర సంఘం వారు ఉంచిన నమ్మకాన్ని గౌరవించి గంగపుత్ర సంఘం ఎదుగుదలకు ,కార్యాలయ అభివృద్ధికి తోడ్పడతానని తెలియజేశారు. అదేవిధంగా రక్షక్ దళ్ చైర్మన్ ఉదయ్ కుమార్ గంగపుత్ర సంఘం వారి అభివృద్ధికోసం తన వంతు బాధ్యతను కర్తవ్యాన్ని నెరవేరుస్తానని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు బైరి ఎల్లయ్య మాట్లాడుతూ మా యొక్క గంగపుత్ర సంఘం సంక్షేమం కోసం , అభివృద్ధి కోసం ముందుకు వచ్చినందుకు , మాకు అండగా నిలిచినందుకు ప్రత్యేకంగా గంగపుత్ర సంఘం నుండి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని సంఘం సభ్యుల సమక్షంలో తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సంకల్పం నెరవేరాలని కాంక్షిస్తూ ప్రత్యేక హోమం



హైదరాబాద్, మార్చి 17:ముఖ్యమంత్రి కేసీఆం సంకల్పం నెరవేరాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మన్ కోలేటి దామోదర్ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. రామగుండలం గోదావరిఖనిలోని ఆయన స్వగృహంలో రెండు రోజుల పాటు వేదపండితుల ఆధ్వర్యంలో హోమాన్ని నిర్వహించారు. దేశానికి సేవలందించాలన్న సంకల్పంతో స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాలని హోమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని ప్రార్థించినట్లు కోలేటి దామోదర్ తెలిపారు. రాజకీయంగా ఎదురవ ్రతున్న ఇబ్బందులు తొలగిపోయి మనశ్శాంతి కలగాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# రైలు ఢీకొని.. గుర్తు తెలియని వ్యక్తి మృతి



మహబూబ్‌నగర్, మార్చి 17:తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామ సమీపంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతి చెందిన వ్యక్తి ప్లాస్టిక్ ఏరుకునే వ్యక్తిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే రైల్వే హెడ్ కానిస్టేబుల్ టి కృష్ణ 9848402339 తెలపాలని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

